

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 23 జూలై 2025 | పేజీలు : 04


# సమిష్టిగా బాబా శతజయంతిని జయప్రదం చేయాలి

- అక్టోబర్ 15 నాటికి ఏర్పాట్లు పూర్తి కావాలి
- దేశ విదేశీ ప్రముఖుల పర్యటనల దృష్ట్యా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపండి
- టూరిజం, కల్చర్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్




సమీక్ష సమావేశం లో మాట్లాడుతున్న రాష్ట్ర టూరిజం కల్చర్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 22 , ప్రభాతవార్త ప్రతినిధి:**
క్షేత్రస్థాయి నుండి అధికారులు సమిష్టిగా పనిచేసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర టూరిజం, కల్చర్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం, పిజిఆర్ ఎస్ హాలు నందు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల నిర్వహణ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అజయ్ జైన్ మాట్లాడుతూ, ఉత్స వాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. రాష్ట్రం గర్వపడే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, రోజుకు కనీసం 10,000 మంది, ముఖ్యమైన రోజుల్లో గరిష్ఠంగా 60,000 నుండి 70,000 మందివరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఒకేసారి గరిష్టంగ ఎంత మంది భక్తులు రానున్నారో అంచనా వేసి అవసరమైన వసతులు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలన్నారు. భక్తులు స్థానికంగా, ఉమ్మడి జిల్లాలు, మన రాష్ట్రం నుండే కాకుండా బెంగళూరు, హైదరాబాద్ వంటి ఇతర నగరాల నుంచీ, దేశ, విదేశాల నుండి కూడా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు తగ్గట్లు రవాణా ఏర్పాట్లు, వసతుల కల్పన ముమ్మరంగా చేయాలన్నారు.అన్ని అభివృద్ధి పనులు అక్టోబర్ 15 నాటికే పూర్తవ్వాలని , అన్ని శాఖలూ తగిన ముందుచూపుతో సెప్టెంబర్ 30 నాటికి కనీసం 90 శాతం పనులను పూర్తిచేయాలి. అనంతరం మిగిలిన పనులు చివరి వారంలోపు పూర్తిచేయాలన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, శానిటేషన్, మొబైల్ టాయిలెట్లు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా డస్ట్ బిన్లు, వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థలు కూడా సమర్థవంతంగా ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు ఫుడ్ కౌంటర్లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, అదనపు సిబ్బంది నియామకం కూడా ముందుగానే పరిగణనలోకి తీసుకుని కేటాయించుకోవాలన్నారు. రవాణా దృష్ట్యా, బెంగళూరు నుంచి పుట్టపర్తికి వచ్చే రోడ్డు మార్గాలను గుంతలు లేకుండా అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా

మిగతా 2లో...

# ధర్మవరం రైతుల విజ్ఞానం కోసం "కృషి విజ్ఞాన కేంద్రం"ఏర్పాటు..!

- నియోజకవర్గ రైతుల భవిష్యత్తు కోసం శాస్త్రీయ ముందడుగు మంత్రి సత్యకుమార్ యాదవ్



కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు పై అధికారులతో చర్చించిన మంత్రి

**ధర్మవరం, జూలై22(ప్రభాతవార్త)**
ధర్మవరం నియోజకవర్గంలో కృషి విజ్ఞాన కేంద్రం (రీజురీ) స్థాపనపై రూపొందించిన సాధ్యాసాధ్యాల నివేదికను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ అధికారులు సచివాలయంలో అందజేశారు. ధర్మవరం ప్రాంతీయ వ్యవసాయ పరిస్థితులపై విశ్లేషణాత్మకంగా క్షేత్ర పరిశీలన చేసి, సాంకేతికంగా సజావుగా ధర్మవరం ప్రాంతంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపే నివేదికను తయారు చేసి, అధికార ప్రతినిధి బృందం స్వయంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసి నివేదికలు అందజేశారు . ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ రీ. గోపాల్, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, విస్తరణ డైరెక్టర్ డాక్టర్ గోవిందరాజులు తదితర అధికారులు పాల్గొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన శాస్త్రవేత్తలు కూడా హాజరై, ధర్మవరంలోని వ్యవసాయ పటిమ, ఉద్యానవనాభివృద్ధికి సంబంధించిన తగిన వివరాలను మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రైతులకు విజ్ఞానం, శాస్త్రీయ పద్ధతులు, సాధనాలు అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని. ధర్మవరం అభివృద్ధి పట్ల పూర్తిగా అంకిత భావంతో ఉన్న డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందానికి తన ధన్యవాదాలు తెలిపారు.ధర్మవరం రైతులకు శిక్షణా కార్యక్రమాలు, శాస్త్రీయ సమాచార ప్రసారం, నూతన పద్ధతుల ఆవిష్కరణలలో కృషి విజ్ఞాన కేంద్రం కీలక పాత్ర పోషించనుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కృషి విజ్ఞాన కేంద్రం ప్రతిపాదన ధర్మవరం ప్రాంతీయ వ్యవసాయ అభివృద్ధికి శక్తివంతమైన కేంద్రం గా నిలుస్తుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరిస్తాం

- మున్సిపాలిటీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలకవర్గం ఉన్నా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలను కూడా నిర్వహించలేని అసమర్థత
- అన్ని వార్డుల్లోనూ సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తాం - మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా
- వైసిపి పాలనలో అటకెక్కిన కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులను ఆశీర్వదిస్తున్న దృశ్యం



వార్డుల్లో సమస్యలపై ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, జూలై 22 ప్రభాతవార్త :**
కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించి మెరుగైన డ్రైనేజీకి రూపకల్పన చేసి రోడ్లపై మురికి నీరు ప్రవహించకుండా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని 15 16 వార్డుల్లో సుపరిపాలనతొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించి తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, వార్డు కౌన్సిలర్ అనిత, వార్డ్ ఇంచార్జ్ టిడిపి నాయకులు వెంట నడవగా ఇంటింటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకొని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిన తీరును, వార్డులో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేశారు. పేదల ఇంటిలోకి నేరుగా వెళ్లి మంచం పట్టిన రోగులను పరామర్శించి, ఆరోగ్య రక్షణకు భరోసా ఇస్తూ తనవంతుగా ఆర్థిక సహాయాలను అందజేశారు. విద్యార్థులను కూడా పలకరించి వారి విద్యలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆరాతీసి, బాగా చదువుకోవాలని, పేద విద్యార్థులకు ఏ సమస్య ఎదురైన తానున్నానని ఆశీర్వదించారు. వార్డుల్లో ప్రజలు డ్రైనేజీలు మురికి కాలువలు లేవని, మంచి నీటి సమస్యలు ఎదురవుతున్నాయని, వీధి దీపాలు, చెత్త సేకరణ మెరుగుపరచాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ

మిగతా 2లో...

# సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి(కలెక్టరేట్) జూలై 22 , ప్రభాతవార్త**
ఉల్లాస్ చైతన్యంతో గడపగడపకూ విద్యను అందించడం ద్వారా సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో రెండవ విడత "ఉల్లాస్" కార్యక్రమం నిర్వహణపై జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే "ఉల్లాస్" కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. 202425 ఆర్థిక సంవత్సరానికి శ్రీ సత్యసాయి జిల్లాలో 15,954 మంది వయోజన నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని అమలైన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతమైందన్నారు. 1,595 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయుల సహకారంతో బోధనా తరగతులు నిర్వహించబడి మొత్తం 13,985 మంది పరీక్షలకు హాజరుకాగా, 13,731 మంది (98 ) విజయవంతంగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. ఇప్పటికే సాధించిన ఈ పురోగతిపై , రాష్ట్ర ప్రభుత్వం"అక్షర ఆంధ్ర" అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించిందని , దీని ద్వారా 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం వయోజన జనాభా కార్యాచరణాత్మక అక్షరాస్యతను పొందేలా చేయడం లక్ష్యంగా నిర్ణయించిదన్నారు. 202526 సంవత్సరానికి మన శ్రీ సత్యసాయి జిల్లాకు 93,886 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్ణయించి బోధనా తరగతులు నిర్వహించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పురుషులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డ్వామా, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, జిల్లా ప్రణాళిక శాఖ, మేప్మా వంటి సంస్థల సహకారం కీలకం కానుందన్నారు. ఆగస్టు 7న అక్షరాస్యత కేంద్రాల ప్రారంభం, 2026 ఫిబ్రవరి కి బోధనా తరగతుల ముగింపు, మార్చి 2026 అక్షరాస్యత పరీక్షలు నిర్వహణ, జూలై 26లోపు ఒక్కో వాలంటీర్ ఉపాధ్యాయునికి 10 మంది నిరక్షరాస్యులు జత చేసి, సమగ్ర నివేదికలు సమర్పించాలాన్నారు. ప్రతి నిరక్షరాస్యునికి రెండు పాఠ్య పుస్తకాలు, దృశ్య శ్రవణ శిక్షణ వీడియోలు ఉచితంగా అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ డిడి యస్. వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ శివశంకర్, డ్వామ విజయప్రసాద్, ఐసీడీఎస్ పీడీలు శ్రీదేవి,డీ ఈ ఓ కిష్టప్ప, జి ఏ స్ డ బ్లూ ఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, స.పౌ.శాఖఅసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా నోడల్ అధికారి ఈ. జనార్ధన్ గౌడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

### ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి

# ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలిన చంద్రబాబునాయుడు

- రాక్షస పాలనలో జీవించే హక్కులను కోల్పోతున్న ప్రజలు
- జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయటమే మా లక్ష్యం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకట్రామిరెడ్డి



బాబూ ష్యూరిటీ మోసం గ్యారెంటీ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**పామిడి, జులై 22 ప్రభాతవార్త**
ఎన్నికల సమయంలో సూపర్-6తో పాటు 143 హామీలను గుప్పించి అధికారాన్ని చేపట్టిన చంద్రబాబునాయుడు ఏడాది గడిచినప్పటికీ హామీలను తుంగలోతొక్కి ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి విమర్శించారు. పట్టణంలోని రహమత్ పంక్షన్‌హాల్‌లో గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో త్వరలో చేపట్టనున్న బాబూ ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీచమైన రాజకీయాలకు పాల్పడుతూ రాక్షస పాలనను కొనసాగిస్తున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి చరమగీతం పాడుతూ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయటానికి శ్రేణులంతా సైనికుల్లా అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేయటంలో దిట్ట అని ఎద్దేవ చేశారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని దనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న పాలకులు పథకాల పేరుతో ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్థంగా మార్చివేశారని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊభిలో కూరుకుపోతోందన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం చారిత్రాత్మకం అని తండ్రి వైఎస్ఆర్ ఆశయాలను పునికిపుచ్చుకున్న జగన్మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించి ప్రజల ఆధరణతో అధికారాన్ని చేపట్టి దేశంలో మరెక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది చరిత్ర

మిగతా 2లో...

# కొండెక్కిన కూరగాయలు

- బంగారం కంటే వేగంగా పెరుగుతున్న కూరగాయల ధరలు
- సామాన్యుడు కొనలేని స్థాయికి చేరిన నిత్యావసర ధరలు
- వర్షాభావం వల్లే ఈ పరిస్థితి అంటున్న రైతులు



నల్లమాడలో వెలవెల బోతున్న కూరగాయల మార్కెట్

**నల్లమాడ జులై 22 ప్రభాతవార్త,**
తీవ్ర వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల కూరగాయల పంటల సాగు తగ్గిపోవడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. వర్షాలు లేక పంటలు ఎండిపోయి దిగుబడులు తగ్గుతున్న దృష్ట్యా వాటి ధరలు నియంత్రణ కాకుండా అమాంతం పెరుగుపోతున్నాయి. సాధారణంగా ఈ సీజన్‌లో వర్షాల ప్రభావంతో టమోటాల దిగుబడి ఎక్కువై తగ్గిపోతుండడంతో టమోటాల మద్దతు ధర కోసం రైతులు అందోళనలు చేపడుతుండడం ఆనవాయితీగా వస్తోంది. కాని అందుకు విరుద్ధంగా ఈ ఏడాది భూగర భ జలాలు అడుగంటి, సకాలంలో వర్షాలు కురవక పోవడంతో కూరగాయల ధరలు ఎన్నడు లేనంత స్థాయికి ధరలు చేరుకున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో క్యారెట్ రూ120, కిలో బీన్స్ రూ.200, కిలో పచ్చిమిర్చి రూ.100, కిలో టమోటాలు రూ.40లకు చేరడంతో సామాన్యుల దినసరి సంపాదనకు పెరుగుతున్న ధరలకు పొంతన లేకుండ పోతోంది. ఇదే విధంగా వర్షాభావ పరిస్థితులు మరికొద్దికాలం ఇలాగే కొనసాగితే ప్రస్తుత మార్కెట్‌లో బంగారం ధరలు పెరుగుతున్నట్లు కూరగాయల ధరలు కూడ నానాటికి పెరుగుతూ సామాన్యులు కొనలేని స్థాయికి చేరుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ప్రస్తుతం సగటున ఒక పరిమిత కుటుంబానికి వారానికి సరిపడే కూరగాయలు కావాలంటే 300 రూపాయలు కావాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో పంటలు పండక పోవడంతో పట్టణాల్లో సైతం వ్యాపారాలు తగ్గుముఖం పట్టాయి. చిరు వ్యాపారులు, కార్మికులు దినసరి ఆదాయం ప్రస్తుతం 300రూపాయలు కూడ దాటడంలేదు. ఇక గ్రామాల్లో దినసరి కూలీ 200రూపాయలు మించి లభించక పోవడంతో పాటు నిత్యావసర ధరలు నింగినంటడడంతో సామాన్యులకు జీవనం భారమవుతోంది. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోవడం ఓ వైపు పంటల దిగుబడి తగ్గిపోతుండడంతో 80శాతం పైగా ఉన్న పేదలు పౌష్టికాహారానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇలాంటి సంక్షోభాన్ని నివారించి, నియంత్రణ చేసి సామాను ్యలకు సమతుల అహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, జూలై 22, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బడే నాయక్ తండా, గోనె నాయక్ తండా లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 90 శాతం తూచా తప్పకుండా అమలు చేశామని పేర్కొన్నారు. ఇంకా అర్హులైన వారు ఉంటే ఈ ఇంటింటికి కార్యక్రమంలో వారిని గుర్తించి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గతంలో పేదలకు ఇస్తున్న 3000 పెన్షన్ 4000 కు పెంచామని తెలిపారు. అదేవిధంగా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 15000 తల్లి ఖాతాలో మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఏటా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇవే కాకుండా రాష్ట్రంలో ప్రధానంగా పోలవరం ,అమరావతి రాజధాని నిర్మాణ పనులు చేపట్టి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్ 1 గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. బడే నాయక్ తాండ ,గోనె నాయక్ తండాలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఎమ్మెల్యే తో పాటు పుట్టపర్తి మున్సిపాలిటీ కి చెందిన పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి టిడిపి కౌన్సిలర్లు స్థానిక కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఉమ్మడి జిల్లాలో పర్యటన



**పుట్టపర్తి, జులై 22, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ బుధవారం ఉమ్మడి అనంత పురం జిల్లాలో పర్యటించనున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఆమె ఉదయం 9 గంటలకు కర్నూలు నుండి బయలుదేరి 10:30 గంటల అనంతపురంలోని శ్రీ సత్యసాయి నేషనల్ డిగ్రీ కళాశాలలో జరిగే చైతన్య సదస్సులో పాల్గొంటా రన్నారు. అక్కడే 12:30 గంటలకు విలేకరుల సమావేశం నిర్వహిస్తారని, ఒంటిగంటకు అనంతపురంలోని ప్రభుత్వ అతిథి గృహంలో భోజన విరామం అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల లోపు ఓ ఎస్ సి మరియు జిజిహెచ్ మెటర్నిటీ వార్డులను సందర్శించనున్నట్లు తెలియజేశారు. అటు పిమ్మట పుట్టపర్తి బయలుదేరి వచ్చి శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథి గృహంలో బస చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం గురువారం ఉదయం 10 గంటలకు సాయి ఆరామంలో జరిగే చైతన్య సదస్సులో పాల్గొంటారని, మధ్యాహ్నం 12 నుండి 12:30 గంటల వరకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అనంతరం ప్రశాంతి నిలయంలో భోజన విధానం తీసుకొని, మధ్యాహ్నం 02:00 గంటలకు కర్ణాటకలోని కెంపెగౌడ విమానాశ్రయం కు బయలుదేరన్నట్లు తెలియజేశారు.

# విద్యార్థులకు చిక్కిలు లేవ్..!

- నేటికీ ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌కు సరఫరా కానీ వైనం
- బీసీ హాస్టల్స్‌కు కూడా ఈనెల 7న సరఫరా
- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు




**అనంతపురం న్యూటౌన్,జూలై 22 ప్రభాతవార్త**
మెనూ ప్రకారంగా ప్రతి రోజు విద్యార్దులకు చిక్కిలు పంపిణీ చేయాల్సిన బాధ్యత ఆ శాఖ ఉన్నతాధికారులదే. కానీ దాదాపు ఒకటన్నర నెలగా విద్యార్ధులకు చిక్కిలు పంపిణీ చేయకపోవడం గమనార్హం.

అనంతపురం జిల్లాలో ఎస్సీ-51, ఎస్టీ-5, బీసీ-55 హాస్టల్స్‌లో 3వ తరగతి నుండి పీజీ వరకు వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుకుంటున్నారు. ప్రభుత్వం తయారు చేసిన మోనులో ఆదివారం నుండి శనివారం వరకు ప్రతి రోజు ఉదయం టిఫెన్ తిన్న తర్వాత ఉదయం 8:30 గంటలకు విద్యార్ధులకు చిక్కిలు ఇవ్వాలని నిబంధన వుంది. కానీ 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ నుండి నేటి వరకు ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్ విద్యార్ధులకు చిక్కిలు పంపిణీ చేయలేదు. బీసీ హాస్టల్స్‌కు ఈనెల 7న సరఫరా చేశారు. అప్పటి వరకు ఆ విద్యార్ధులకు కూడా చిక్కిలు లేవు. హాస్టల్స్ పునఃప్రారంభం అయ్యే నాటికి చిక్కిలను హాస్టల్స్‌కు సరఫరా చేస్తే ప్రతి రోజు విద్యార్ధులకు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. కానీ విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు ఒకటన్నర నెల అవుతున్నప్పటికీ నేటికి సరఫరా చేయకపోవడం ఆయా శాఖల ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ విషయం ఆయా శాఖ జిల్లా ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ చిక్కిలు సరఫరా అయ్యేంత వరకు స్థానికంగా చిక్కిలు కొనుగోలు చేసి ఇవ్వండని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. వార్డెన్లు ఖచ్చితంగా కొనుగోలు చేసి విద్యార్ధులకు చిక్కిలు ఇస్తున్నారా? లేదా? అని అధికారులు కూడా ఆరా తీయకపోవడం గమనార్హం. కనీసం ఇప్పటికైనా ఆయా శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్‌కు చిక్కిలు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, చిక్కిలు సరఫరా అయ్యేంత వరకు వార్డెన్లు స్థానికంగా కొనుగోలు చేసి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, వార్డెన్లు కొనుగోలు చేసి చేసి ఇస్తున్నారా? లేదా? అని ప్రతి రోజు డివిజన్, జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**చిక్కిలు రాలేదన్న మాట వాస్తవమే : డీటీడబ్ల్యూవో శ్రీనివాసరావు**

జిల్లాలో ఐదు ఎస్సీ హాస్టల్స్‌కు ఇప్పటి వరకు చిక్కిలు రాలేదన్న విషయం వార్డెన్లు నా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే చిక్కిలు సరఫరా అయ్యేలా ఉన్నతాధికారులతో మాట్లాడినాము. ఒకటి, రెండు రోజుల్లో హాస్టల్స్‌కు వస్తాయి. అప్పటి వరకు వార్డెన్లు చిక్కిలు కొని విద్యార్ధులకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం.

**స్థానికంగా కొని ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం : ఎస్సీబీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి**

బీసీ హాస్టల్స్‌కు ఈనెల 7న చిక్కిలు సరఫరా అయ్యాయి. అంతక ముందు స్థానికంగా కొనుగోలు చేసి ఇవ్వాలని వార్డెన్లకు ఆదేశాలు జారీ చేశాము. సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ డీడీగా చార్జ్ తీసుకుని ఒక రోజు అయ్యింది. ఎస్సీ హాస్టల్స్ విద్యార్ధులకు చిక్కిలు వచ్చాయో లేదో నాకు తెలియదు. ఇప్పటి వరకు చిక్కిలు రాకపోతే వెంటనే వచ్చేలా చర్యలు తీసుకుంటాం. అప్పటి వరకు స్థానికంగా స్థానికంగా చిక్కిలు కొనుగోలు చేసి విద్యార్ధులకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. ప్రతి రోజు మెనూ ఫోటో పెట్టించుకుంటాము.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

బెలుగుప్ప, జులై 22 ప్రభాతవార్త



సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధిలో దుద్దేకుంట గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి కమిటీ చైర్మన్ దేవానందరెడ్డి, ఇంగ్లీష్ టీచర్ సాయి ప్రసాద్, సైన్స్ టీచర్ రాఘవేంద్రలు పూలమాలలు వేసి దుశ్శాలువాతో సన్మానించారు. వారు చేసిన సేవలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొత్తగా వచ్చిన సైన్స్ టీచర్ 8 లక్షలు విలువ చేసే కంప్యూటీర్స్ ఆ స్కూల్‌కు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రత్నమ్మ, ఎంపిపి పెద్దన్న, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో మృతి చెందిన గొర్రె

బెలుగుప్ప, జులై 22 ప్రభాతవార్త



చిరుత దాడిలో మృతి చెందిన పొట్టేలు

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి తాండాలో సోమవారం ఉదయం చిరుతపులి తిప్పేస్వామి అనే గొర్రెల కాపరి వద్ద గల పొట్టేలును చంపి తినిందని, తిప్పేస్వామి పారెస్ట్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ.. బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తాండ, బెలుగుప్ప, ఆవులన్న గ్రామాల్లో చిరుతలు సంచరిస్తున్నాయని వాటిని పట్టుకోవడానికి ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష ం వహిస్తున్నారని ఆ గ్రమస్తులు వాపోయారు. అడవిలో ఆహారం లేక పెంచిన గొర్రెలు, మేకలను ఎత్తుకుని పోయి తింటుందుని ఫారెస్ట్ అధికారులే ఈ పొట్టేలుకు చెందిన నష్ట పరిహారం అందించాలని అతను డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఫారెస్ట్ అధికారులు ఈ గ్రామాల్లో సంచరించి చిరుత పులిని బంధించాలని రైతులు వేడుకుంటున్నారు.

# ఉపాధ్యాయ సంఘం మండల కన్వీనర్‌గా బి.మల ఓబుళన్న



ఉపాధ్యాయ సంఘం మండల కన్వీనర్ బి.మల ఓబన్న

బెలుగుప్ప, జులై 22 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో రామసాగ్రంలో పని చేస్తున్న సోషియల్ అసిస్టెంట్ బి.మల ఓబన్న (ఎపియుఎస్)ను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కన్వీనర్‌గా ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన నిస్సందేహంగా వారికి అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# నూతిమడుగులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కంబదూరు, జూలై 22, ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో మహేష్

మండల పరిధి లోని నూతిమడుగు, రాంపురం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతు సేవ కేంద్రాలలో ఈనెల 23 లోపు అర్జీ రూపంలో తెలియపరచాలని రైతులను కోరారు. వేరుశనగ ,పత్తి పంట సాగుచేసిన రైతులు వాతావరణ బీమా పొందేందుకు ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు. కౌలురైతులు రెవెన్యూ శాఖ అధికారులను సంప్రదించి కౌలు పత్రాలు పొందాలని సూచించారు. కౌలుపత్రాల వల్ల పంట నష్టపోతే నష్టపరిహారము, రాయితీపై విత్తనాలు మొదలగునవి పొందవచ్చున్నారు. అనంతరం పట్టు పరిశ్రమ శాఖ నుంచి నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టు పరిశ్రమల సబ్సిడీ వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రుక్షణ, మోహన్, రైతులు తదితరులు లు పాల్గొన్నారు.

# విద్యార్థిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ఎస్సై ప్రవీణ్ కుమార్



విద్యార్థిని తండ్రికి అప్పగిస్తున్న ఎస్సై ప్రవీణ్

కంబదూరు, జూలై 22, ప్రభాతవార్త


కంబదూరు మండల కేంద్రం కోట కాలనీకి చెందిన ఆదిత్య అనే విద్యార్థి మంగళవారం ఉదయం ఇంటి నుండి అదృశ్యమయ్యాడు. అయితే విధుల నిమిత్తం కళ్యాణదుర్గం వైపుకు వెళుతున్న కంబదూరు ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అదృశ్యమైన విద్యార్థి కంబదూరు చెరువు కట్ట సమీపంలో సంచరిస్తూ కనిపించాడు. విద్యార్థిని పోలీసులు దగ్గరకు తీసుకుని తల్లిదండ్రులు వివరాలు అడుగగా తల్లి పేరు అరుణమ్మ , తండ్రి పేరు అనిల్ అని చెప్పడంతో పోలీసులు మీడియాకు సమాచారం ఇచ్చి తప్పిపోయిన విద్యార్థి ఫోటోను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందుకున్న విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులను సంప్రదించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధీనంలో ఉన్న విద్యార్థిని ఎట్టకేలకు ఎస్సై ప్రవీణ్ కుమార్ తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తప్పిపోయిన తమ బిడ్డను తిరిగి తమకు అప్పగించినందుకు ఎస్సై ప్రవీణ్ కుమార్ , పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈనెల 25న ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం

కంబదూరు, జూలై 22, ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఈనెల 25న అనగా శుక్రవారం రోజున బహిర వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన రూపంలో మీడియా తెలిపారు. వేలం పాటలో పాల్గొన దలచిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డు జిరాక్స్ లతో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సంప్రదించి రూ. 3వేలు చెల్లించి వేలంలో ప్రవేశించేందుకు పాస్ ను పొందాలని ఎక్సైజ్‌సీఐ తెలిపారు. ప్రధానంగా వేలంలో తీసుకున్న వాహనాలకు అదేరోజు మొత్తం డబ్బును జిఎస్టితోసహా చెల్లించి వాహనాలను తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.

# విత్తన కందుల పంపిణీ ఇంకెప్పుడు..?



వేపులపర్తి ఆర్.బి.కెలో పంపిణీకి నోచుకోని కందులు

బ్రహ్మసముద్రం జూలై 22 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఖరీఫ్ సాగుకు సిద్ధమై రైతులు ఖరీఫ్ సాగును రైతులు పూర్తి చేసుకున్న అగ్రికల్చర్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు రైతులకు ఖరీఫ్ సాగుకు అందించాల్సిన విత్తన కందులను రైతులకు అందించకుండా వేపులపర్తి ఆర్బికేలో కందుల నిల్వచేసి రైతులకు అందించకపోవడంపై రైతుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఖరీఫ్ సాగు పూర్తయిన తర్వాత విత్తన కందులు రైతులకు అందిస్తే ఏం ప్రయోజనం అని రైతులు వాపోతున్నారు కందులు పంపిణీ చేయాల్సిన అధికారులను వివరణ కోరగా సోమవారమే కందులు పంపిణీ చేస్తామని చెప్పినా రెండు రోజులు గడుస్తున్నా రైతులకు కందులు పంపిణీ చేయకపోవడం విడ్డూరం ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా వేచి చూడాలి

# భూసార పరీక్షలు ద్వారా అధిక దిగుబడులు సాధ్యం : వ్యవసాయ అధికారి

కనేకల్లు జూలై 22 ప్రభాతవార్త




రైతులతో మాట్లాడుతున్న ఏవో జగదీష్

రైతులు తమ భూముల్లో భూసార పరీక్షలకు ఆధారంగా ఎరువులను వాడాలని వ్యవసాయ అధికారి డి జగదీష్ రైతులకు సూచించారు. కనేకల్ మండలం గనిగేర, బెనేకల్ గ్రామాలలో వ్యవసాయ అధికారి జగదీష్ ఆధ్వర్యంలో రైతులకు యాజమాన్య పద్ధతుల పై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు .ఈకార్యక్రమంకు జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి లక్ష్మీ నరసింహులు రైతులకు పలు యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం జరిగింది. ఏవో జగదీష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం జరిగినది. ఈ సీజన్లో రైతులు తీసుకొనవలసినటువంటి జాగ్రత్తలు మరియు వివిధ పంటలలో వ్యాపించు తెగుళ్ల మరియు చీడపీడల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ఈ సీజన్ల వేరుసెనగ వేసే ప్రతి రైతు కూడా అంతర పంటలుగా కంది, ఆముదం తప్పకుండా వేసుకోవాలని రైతులకు సూచించారు. దానివల్ల చీడ పీడలు ఆశించడం తగ్గి రైతులకు పెట్టుబడి తగ్గి, ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించడం జరిగినది. ప్రతి రైతు కూడా మట్టి నమూనా పరీక్షలు చేసుకోవాల్సిందిగా కోరడం జరిగినది. భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వేసుకుంటే ఫలితాలు బాగుంటాయని తెలియజేసారు. అదేవిధంగా ఆధునిక పద్ధతులతో రైతులు మంచి దిగడం పొందవచ్చని, పాగులో మెలకువలు పాటిస్తే సమయం, శ్రమ,డబ్బు,ఆదా చేసుకోవచ్చని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ

కనేకల్లు జూలై 22 ప్రభాతవార్త



కరపత్రాలు పంచుతున్న టిడిపి నాయకులు

రాష్ట్ర అభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని గంగలాపురం టిడిపి నాయకులు అన్నారు. కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కనేకల్ మండలం గంగలాపురం గ్రామంలో ఐదవ రోజు సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు బోయ మహేష్, మరెన్న, ఉలిగప్ప ఆ గ్రామంలో ప్రతి ఇంట తిరుగుతూ సంవత్సర పాలనలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. అలాగే వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా అడుగులు వేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలను సహించేది లేదు -ఎస్సై ఈశ్వరయ్య

గుమ్మగట్ట జూలై 22 ప్రభాతవార్త



గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకూడదని ఎస్సై ఈశ్వరయ్య పేర్కొన్నారు జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయా గ్రామాలలో బదిలీపై వచ్చిన మహిళా పోలీసులకు హలో సూచనలను ఇచ్చారు ఈ సందర్భంగా ఎస్సై ఈశ్వరయ్య మాట్లాడుతూ గ్రామాలలోని అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకుండా బాల్యవివాహాలు గర్ల్స్ మిస్సింగ్ బెల్ట్ షాప్స్ తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా గ్రామాలలో జాగ్రత్తగా చూసుకోవాలి ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన మీకు తెలియ వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలుపమని ఎస్సై మహి మహిళా పోలీసులకు సూచించారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధ్యం

-మండల వ్యవసాయాధికారి శ్రీలత

లేపాక్షి, జూలై 22 ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఒ శ్రీలత

ఆధునిక వ్యవ సాయ పద్ధతులను రైతులు అలవర్చు కున్నప్పుడే అధిక దిగుబడులు సాధ్య మవుతాయని మండల వ్యవసా యాధికారి శ్రీలత పేర్కొన్నారు. మంగ ళవారం చోళసము ద్రం, బిసలమానేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఒ శ్రీలత ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మట్టి నమూనాలను అనుసరించి ఎరువులను వాడాలని సూచించారు. క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించే విధానాన్ని రైతులకు తెలిపారు. విత్తన శుద్ధితో పోషకాలను పెంచడంతో పాటు, రోగ నిర్మూలన ఏ విధంగా జరుగుతుందో తెలియచేశారు. ఈ పంట నమోదును ప్రతి రైతు చేసుకోవాలని ఏఒ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, రైతులు, ఏఇఒ అమరేష్‌రెడ్డి, విఎస్ఎ స్వప్న, ఇన్సూరెన్స్ అధికారి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డిని కలిసిన వేణురెడ్డి



పెద్దిరెడ్డి తో వేణురెడ్డి తదితరులు

హిందూపురం జులై 22 ప్రభాతవార్త

మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ గా నియమితులైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని హిందూపురం ఆ పార్టీ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి మంగళవారం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల హిందూపురంలో క్రమశిక్షణ చర్యలు కింద ఇద్దరు మాజీ సమన్వయకర్తలను అధిష్టానం సస్పెన్షన్ చేసిన క్రమంలో వేణురెడ్డి తన వర్గీయులతో వెళ్లి మాజీ మంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రెటరీ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు మరసల్లపల్లి అమర్నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మనేసముద్రం దిలీప్ కుమార్, సానే రంగారెడ్డి, సుధీర్ రెడ్డి, గిరీష్ రెడ్డి, నవీన్, మీడియా కోఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి, కొటిపి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రచారం చేయండి

## క్లస్టర్ ఇంచార్జ్ లతో రాష్ట్ర కార్యదర్శి

హిందూపురం టౌన్ జులై 22 ప్రభాతవార్త



సూచనలిస్తున్న రజాక్

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పేరుతో నిర్వహిస్తున్న ఇంటింటా ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారాన్ని ప్రజల్లోకి మరింత తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం క్లస్టర్ ఇంచార్జిలతో జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. హిందూపురం నియోజకవర్గం లో 40 శాతం పూర్తి అయిందని వారం లోపు 100 శాతం పూర్తి చేయాలనీ నాయకులకు సూచించారు. అంతేకాకుండా సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి వచ్చేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, టౌన్ ప్రెసిడెంట్ వెంకటేష్, హిందూపురం రూరల్ అధ్యక్షులు రాము, చిలమత్తూరు పార్టీ కన్వీనర్ శ్రీనివాసులు, లేపాక్షి పార్టీ కన్వీనర్ అభిలాష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, క్లస్టర్ ఇంచార్జి లు అమర్నాథ్, ప్రసాద్, నందీష్, రవి, బాచి పాల్గొన్నారు.

# ఆర్డిటి సంస్థకు మద్దతుగా విద్యార్థులు




పోస్టు కార్డులతో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

డి.హిరెహాళ్ జులై 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు సంబంధించిన ఫారిన్ కాంట్రిబ్యూషన్ యాక్ట్ ( ఎఫ్ సి ఆర్ ఏ )ను రెన్యువల్ చేయకుండా ఆపడం సబబు కాదని పోస్టు కార్డులు చేతపట్టి విద్యార్థులు, ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.మంగళవారం డి.హిరెహాళ్ మండలం కళ్యంగ్రామంలోని బాల మేధావి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆర్డిటి సంస్థకు అండగా నిలిచి పోస్టు కార్డులు రాసి కేంద్ర ప్రభుత్వంకు పంపారు. ఈ నేపథ్యంలో ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించి మద్దతు తెలిపారు.

# ద్విచక్ర వాహనాలు బహిరంగ వేలం

డి. హిరెహాళ్ జులై 22 ప్రభాతవార్త

అక్రమ మద్యం తరలింపు కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను బుధవారం బహిరంగ వేలం వేనున్నట్లు ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి మంగళవారం తెలిపారు. డి.హిరెహాళ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారుల పట్టుకున్న13 ద్విచక్ర వాహనాలు వేలం వేడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరెంటెంట్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10.00 గంటలకు రాయదుర్గం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణము నందు బహిరంగ వేలం వేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఆసక్తి కలవారు రూ. 2000 లు వేలంలో పాల్గొనేందుకు ఎంట్రీ రుసుమును చెల్లించి ఆధార్ కార్డు తో వేలము నందు పాల్గొనవచ్చని ఎస్ ఐ చెప్పారు.

# ఉరవకొండ నియోజకవర్గం లోకి ప్రవేశించిన కృష్ణా జలాలు

ఛాయాపురం గ్రామం వద్ద జల హారతి ఇచ్చిన సీఈ నాగరాజు ఇతర అధికారులు



ఛాయాపురం గ్రామం వద్ద కాలువలో ప్రవహిస్తున్న కృష్ణాజిల్లాలకు జల హారతి ఇస్తున్న సిఈ నాగరాజు

ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త

హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు మంగళవారం సాయంత్రం ఉరవకొండ నియోజకవర్గంలోకి ప్రవేశించాయి. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంవ ద్దహంద్రీనీవా సీఈ నాగరాజు, ఎస్ఈ సురేంద్ర ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలతో కలిసి కృష్ణమ్మకు పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మల్యాల వద్ద నుండి హంద్రీనీవా సుజల స్రవంతికు నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. 165వ కిలోమీటర్ వద్ద మే నెల 9న సీఎం వచ్చి కాలువ విస్తరణ పనులను పరిశీలించి వెళ్ళిన ప్రాంతంలోనే అధికారులు జల హారతి నిర్వహించడం విశేషంగా చెప్పాలి. మూడు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తుండడంతో కాలువలో 700 నుండి 800 క్యూసెక్కుల మేర నీరు వస్తోందని అధికారులు చెబుతున్నారు. బుధవారం తెల్లవారుజాముకు రాగులపాడు గ్రామం వద్దగల 8వ పంప్ హౌస్ కు నీరు చేరుకుంటుందని చెబుతున్నారు. నీరు చేరుకున్న తర్వాత పంప్ హౌస్ లో పంపులకు పూజలు చేసి స్విచ్ ఆన్ చేసి జీడిపల్లి జలాశయం నింపేందుకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. బుధవారం సాయంత్రానికి లేదా రాత్రికి జీడిపల్లికి నీరు చేరుకుంటుందని చెప్పారు. జీడిపల్లితో పాటు మార్గమధ్యం చిన్నముష్టూరు వద్ద కూడా జలహారతి చేపడతామని వారు వివరించారు.

# సమిష్టిగా బాబా శతజయంతిని జయప్రదం చేయాలి





అజయ్ జాయిన్ కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్ పి వి.రత్న

**మొదటిపేజీ తరువాయి...** పెనుకొండ – కొత్త చెరువు మార్గం, బ్రాహ్మణపల్లి – ఏనుముల పల్లి మార్గాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలన్నారు. ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా ఇంటర్నల్ రింగ్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ , పార్కింగ్ సౌకర్యాలు తగినంతగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా జయంతి కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే సమీక్షలు జరిపి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సెక్యూరిటీ ప్లాన్‌ను సమగ్రంగా సిద్ధం చేస్తామని, భక్తుల రాకపోకలు, ముఖ్య ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పటిష్ఠమైన పహారా ఏర్పాట్లపై స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుని ఈ ఉత్సవాలు దిగ్విజయం చేస్తామని తెలియజేశారు. జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ భద్రత పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అత్యవసర వాహనంతో పాటు సిసిటివి కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. కమ్యూనికేషన్ కోసం రిపీటర్ స్టేషన్, పార్కింగ్ ప్రాంతాల్లో కెమెరాలు, సైన్‌బోర్డులు అమార్చుతామని, సెంట్రల్ కమాండ్ కంట్రోల్ నుండి క్విక్ రియాక్షన్ టీమ్‌లు క్షణక్షణం పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణ సుందరీకరణతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.105 కోట్లు అంచనా వ్యయంతో డీపీఆర్‌ను ప్రభుత్వంకు పంపించినట్టు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో అవసరమైన కార్యక్రమాలన్నింటికీ విస్తృత ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల నిర్వహణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై జేసి అభిషేక్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్టు సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరిస్తాం

**మొదటిపేజీ తరువాయి...** కళ్యాణదుర్గం మునిసిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ తయారుచేసి కృషి చేస్తామన్నారు. అన్ని వార్డుల్లోనూ సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అధికారంలో ఉన్నారని, అయితే మున్సిపల్ చైర్మన్, ఆయన నేతృత్వంలోని పాలకవర్గం మున్సిపాలిటీలో కనీసం కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేయడానికి కూడా ముందుకు రావడం లేదని, దీంతో మున్సిపాలిటీకి మంజూరైన నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన చేతకాని వారు అధికారంలో ఉన్నారని, అందుకే కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో అభివృద్ధి అటకెక్కిందని చురకలంటించారు.



మంచం పట్టిన రోగులకు ఆత్మీయ పలకరిస్తున్న దృశ్యం

వైసిపి సమన్వయకర్తగా ఉన్న తలారి రంగయ్య హిందూపురంఅనంతపురం నగరపాలక సంస్థల్లో కమిషనర్ గా పనిచేసినా, కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ పాలకవర్గానికి కనీసం దిశా దశ నిర్దేశనం చేసి మున్సిపల్ అభివృద్ధికి పాటు పడాల్సి ఉండగా ఆయన కూడా అభివృద్ధికి అడ్డంకిగా మారారని దుయ్యబట్టారు. నిన్నటి రోజు సోమవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వైసీపీ చైర్మన్, ఆయన పాలకవర్గ సభ్యులు గానీ హాజరు కాకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. దీంతో టిడిపి కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదుచేసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఎవరు ఎన్నిఅడ్డంకులు సృష్టించినా, కళ్యాణదుర్గం మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు నేరుగా తమ ఇంటి వద్దకే వచ్చి ఆప్యాయంగా పలకరించడంతోపాటు సమస్యలను పరిష్కరించేందుకు చూపుతున్న చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వై పి రమేష్, బిక్కి గోవిందప్ప, పట్టణ కన్వీనర్ శర్మాస్ వలి, ఆయా వార్డులలోని టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలిన చంద్రబాబునాయుడు



అనంత వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

**మొదటిపేజీ తరువాయి...** సృష్టించారని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతీరరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులను బనాయించి అరెస్టులు పాల్పడుతూ అక్రమ ఇసుక రవాణా, మద్యం మాఫియాను ప్రోత్సహిస్తూ దోచుకోవటం దాచుకోవటం అన్న సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు.అనంతరం రీకాలింగ్ చంద్రబాబునాయుడు మేనిఫెస్టో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి, సీనియర్ నేత చుక్కలూరు రామకృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, సర్పంచులు నారాయణస్వామి, నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు ఎం.హెచ్.అనీల్‌కుమార్‌రెడ్డి, మునగల రంగనాయకులు, సాకే ఓబులేసు, రుక్మాన్, ఆసీఫ్, సల్లావుదీన్, తుల్లాబాయ్, నక్కా ఓబులేసు, బొల్లు వెంకట్రామిరెడ్డి, అనంపల్లి సూరి, రామచంద్ర, జనార్దన్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

**- మెనూ ఖచ్చితంగా అమలు చేసి ప్రతి రోజు ఫోటోలు పంపించండి**
**- ఎస్టీ హాస్టల్స్ వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌కు డీటీడబ్ల్యూవో ఆదేశం**



మాట్లాడుతున్న డీటీడబ్ల్యూవో శ్రీనివాసరావు

అనంతపురం న్యూటౌన్,జూలై 22 ప్రభాతవార్త

నగరంలోని గిరిజన సంక్షేమశాఖ జిల్లా కార్యాలయంలో మంగళవారం డీటీడబ్ల్యూవో ఎం.శ్రీనివాసరావు జిల్లాలోని ఎస్టీ హాస్టల్స్ వార్డెన్లు, రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీడబ్ల్యూవో మాట్లాడుతూ...గిరిజన వసతి గృహాలు, రెసిడెన్సియల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థుల ఆగర్యోంపై నిర్లక్ష్యం చేయడకూడదన్నారు. ప్రతి రోజు విద్యార్థులను ఆరా తీయాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం తయారు చేసిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి రోజు మెనూ ఫోటోలను తనకు పంపించాలని ఆదేశించారు. హాస్టల్స్, రెసిడెన్సియల్ స్కూల్స్‌కు బుక్స్‌ను పంపిణి చేశామని, ప్రతి రోజు అన్ని రికార్డులను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌కు ఏద్దైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే జిల్లా కలెక్టర్, డైరెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అలాగే చిక్కీలు రాలేదనే విషయాన్ని డీటీడబ్ల్యూవో దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వెంటనే సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే హాస్టల్స్‌లో త్రాగునీరు కొంటున్నామని కాలేజ్ హాస్టల్స్ వార్డెన్ అనురాధ, అనసూయ చెప్పడంతో వాటికి బిల్లులు పెట్టాలని, ఐదు హాస్టల్స్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్‌కు ఫైల్ పంపించామన్నారు. అలాగే వర్కర్ల సమస్య ఉండటంతో ఆదివారం ఉదయం టిఫెన్ పూరీలు తిక్కడానికి ఇబ్బందిగా ఉందని తెలిపారు. త్వరలోనే వర్కర్ల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం నూతన డీటీడబ్ల్యూవోకు మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సురేష్, సిబ్బంది, వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు కొట్టివేత



అడ్వకేట్ శ్రీనివాసులుకి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్నుత్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 22 ప్రభాతవార్త

2021 సంవత్సరంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాలను ఏయిడెడ్‌గా కాకుండా ప్రయివేటి కరన చేస్తూ అక్రమంగా జిఓ ఇవ్వడం ద్వారా వైసీపీ ప్రభుత్వంపై వెతిరేకంగా విద్యార్థుల పక్షాన పోరాట ఫలితంగా వైసీపీ ప్రభుత్వం కేసు నమోదు చేయడం ద్వారా కోర్ట్ జడ్జి విచారణ జరిపి కేసు కొట్టివేయడం జరిగింది. ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థల ప్రైవేటీకరణ ఆపాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్, ఎఐఎస్ఎఫ్, ఏఐఎస్బి నాయకులు బండి పరశురామ్, గుత్తా ధనుంజయ, కురుగుంట మనోహర్, కుళ్లాయి, రాజేంద్ర, చిరంజీవి, పృథ్వి, ఉమా మహేష్ వంశీ, రమణయ్యలపై వైయస్సార్సీపి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు మంగళవారం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి కొట్టి వేయడం జరిగింది. ఈ కేసును వాదించిన అడ్వకేట్ శ్రీనివాసులుకి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# ఎక్కడికి వెళ్ళినా బాగా పనిచేసి మంచి పేరు సంపాదించాలి : డాక్టర్ శివకృష్ణ

**- రాప్తాడు ప్రాథమిక కేంద్రంలో ఘనంగా వీడ్కోలు సన్మాన సభ**



బదిలీపై వెళ్తున్న ఎఎన్ఎంలను సన్మానిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, జులై 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఇక్కడి నుండి వివిధ ప్రాంతాలకు బదిలీ జరిగిన ఏఎన్ఎంల అందరికి వీడ్కోలు సన్మాన సభ ద్పీ. శివకృష్ణ ఆద్వర్యంలో ఏర్పాటు చేయడము జరిగింది. ఈ సందర్భంగా రాప్తాడు 1.లీలావతి గార్లదిన్నె పీహెచ్‌సికి, రాప్తాడు 2. అనిత బేతాపల్లి పిహెచ్‌సికి, గాండ్లపర్తి నాగమ్మ నార్పల పిహెచ్‌సికి, బిఎంపల్లి నాగేశ్వరి నార్పల పిహెచ్‌సికి, ప్రసన్నయపల్లి సునీత తరిమెల పీహెచ్ సికి, మరూర్ పావని చౌలూరు పిహెచ్‌సికి బొమ్మేపర్తి శ్రీలత ఇదే మండలములోని గాండ్లపర్తికి, మరూర్ 2 మమత బాయ్ గుండుమల పీహెచ్సీకి, రాప్తాడు ఏఎన్ఎం లావణ్య పుట్లూరు పీహెచ్‌సికి బదిలీ అయ్యారు అని వీరందరిపి మెమెంటో, శాలువ, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ.. ఎక్కడికి వెళ్లినా బాగా పని చేసి మంచి పేరు సంపాదించాలని క్రమశిక్షణతో పనిచేసి వృత్తికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఇక్కడి అనుభూతులు గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమములో సిహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్ నరసింహ, అరుణ, ఎల్‌టి శ్రీధర్‌బాబు, ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, స్టాఫ్ నర్సెస్ లక్ష్మిదేవి, చంద్రకళ, యుడిసి అరుణ, ఎంఎల్‌హెచ్‌పిలు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# అత్యధిక సిజేరియన్ కేసులపై వైద్య అరోగ్య శాఖా అధికారుల తనిఖీలు

అనంతపురం వైద్యం జులై 22 ప్రభాతవార్త

జిల్లాలు అత్యధిక సిజేరియన్ కేసులను నమోదు అవుతున్నాయని గుర్తించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ సర్వజన వైద్యశాలతో పాటు అనంతపురం నగరంలోని సాయి బాలాజీ ఆసుపత్రి మైత్రి ఆసుపత్రి లలో తనిఖీలు నిర్వహించారు. సత్యసాయి జిల్లాకు చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ నీరజ ,అనుస్తిషియా వైద్యులు డాక్టర్ రమేష్, డి పి హెచ్ ఎన్ ఓ వీరమ్మ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసాద్ లతో కూడిన బృందం రెండు రోజులపాటు అనంతపురం జిల్లాలోని పలు ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించడం లేదని సిజేరియన్ ల వైపు మహిళలను ప్రోత్సహిస్తున్నారని సమాచారంతో తనిఖీలు చేశారు తొలుత ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మరామ్ ని కలిసి తనిఖీల సమాచారం తెలిపారు. అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏప్రిల్ నెలలో 500 పైగా ప్రసవాలు జరగగా 256 సర్జరీలు జరిగాయని గుర్తించారు ఈ సంఖ్యలో 20 శాతం ప్రామాణికంగా తీసుకొని సర్జరీ చేయించుకున్న మహిళల తో వైద్యులతో సర్జరీ చేయాల్సిన ఆవశ్యకత ఎందుకు ఏర్పడిందని ఆరా తీశారు అలాగే మైత్రి ఆసుపత్రిలో ఏప్రిల్ నెలలో 20 ప్రసవాలు జరగగా అందులో 15 సిజేరియన్ కేసులు నమోదయ్యాయని అలాగే సాయి బాలాజీ ఆస్పత్రిలో 21 కేసులలో 18 సిజేరియన్లు చేశారని గుర్తించారు. సాధారణ ప్రసవాలు చేయాల్సిన కేసులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ల ఎక్కువ జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వానికి నివేదించినట్లు తనిఖీ బృందం తెలిపారు.

# డ్రోన్లతో నిఘా వేసి మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా అంకితభావంతో పని చేయండి

**- శక్తి టీమ్స్ వినియోగించే 28 టూవీలర్లను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పి పి.జగదీష్**




శక్తి టీమ్ వినియోగించే టూవీలర్‌ను ప్రారంభించిన దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జులై 22 ప్రభాతవార్త

డ్రోన్లతో నిఘా వేసి మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా అంకితభావంతో పని చేయాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశించారు. జిల్లాలోని శక్తి టీమ్స్‌కు డ్రోన్ల వినియోగంపై మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు జరుగకుండా వుండాలంటే ఏమి చేయాలో ఎస్పి దిశానిర్దేశం చేశారు. శక్తి టీమ్స్ వారు వినియోగించనున్న 28 ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పి జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో మహిళలపై ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో "శక్తి టీమ్స్"ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి తెలిపారు. శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, రద్దీ ప్రదేశాలు, కాలేజీలు, షాపింగ్ మాల్స్, ఆర్టీసి బస్టాండ్లు, ముఖ్య కూడళ్లలో నిఘా వుంచాలన్నారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. నేరాలకు అడ్డుకట్ట వేసేలా ప్రభావంతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

**నూతనంగా 7 బృందాలు ఏర్పాటు :**

జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో రెండు బృందాలు, అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ 1, అనంతపురం రూరల్ సబ్ డివిజన్ 1, తాడిపత్రి సబ్ డివిజన్ 1, గుంతకల్లు సబ్ డివిజన్ 1, కళ్యాణదుర్గం సబ్ డివిజన్ 1 చొప్పున సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తారన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112, 100, 181, 1098, 1930 కాల్స్‌తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళతాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు తక్షణమే అప్రమత్తమై వేగవంతంగా సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టుబడ్డ అసాంఘిక శక్తులను సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారికి తదుపరి చర్యలకై అప్పగించాలన్నారు.

**శక్తి యాప్ పనిచేసే విధానం :**

ఒన్ టచ్ ఎస్ఓఎస్ బటన్ వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుంది. ఎస్ఓఎస్ యాప్ ఓపెన్ చేయకుండానే ఎస్ఓఎస్ అలర్ట్ పంపించవచ్చు. లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్, 10 సెకన్ల ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్‌కి పంపబడుతుంది. తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందించి వేగవంతంగా చర్యలు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఎస్.మహబూబ్‌బాషా, ఏఆర్ డిఎస్పి నీలకంఠేశ్వరరెడ్డి, సిఐలు ధరణీకిశోర్, క్రాంతికుమార్, వెంకటేశులు, ఆర్ఐలు మధు, పవన్‌కుమార్, బాబు, ఎస్‌పిసిసి ఆంజనేయప్రసాద్, శక్తి టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తు కు దూరంగా ఉండండి

**- ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి**




డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం జులై 22 ప్రభాతవార్త

డ్రగ్స్ మత్తుకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వైద్య విద్యార్థులకు సూచించారు.మంగళవారం మెడికల్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు అనర్థాల గురించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమకు తెలియకుండానే డ్రగ్స్ వలలో పడుతున్నారని, చెడు స్నేహితుల వల్ల మంచి విద్యార్థులు కూడా క్రమంగా వ్యసనాల బారిన పడి డ్రగ్స్ వినియోగం నుండి విక్రయదారులలాగా మారుతున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని, తల్లితండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఎంతో శ్రమ కూర్చి వారిని చదివిస్తున్న విషయాన్ని గమనించాలని కోరారు. తను ఈ మధ్య కాలంలో విద్యార్థులు పల్లెల నుండి వచ్చి పట్టణాల్లో హాస్టల్లో ఉంటూ తల్లి తండ్రులకు దూరంగా ఉండటం వల్ల వ్యసనాలకు అలవాటుపడి తల్లితండ్రులకు ఆలస్యంగా అతను తెలిసి తీవ్ర వేదన చెందుతున్నారు. మిత్రులతో కలిసే పార్టీలకు దూరంగా ఉండాలని సూచించారు. కావున విద్యార్థులందరు మాదకద్రవ్యాల జోలికి వెళ్ళకుండా తమ భవిష్యత్తును ప్రగతి పథం వైపు తీర్చిదిద్దుకోవాలని సూచించారు.అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శరీరంలో జరిగే దుష్ప్రభావాలు తెలుపుతూ కళాశాల నందు యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేశామని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అలాగే అధికారులు చెప్పిన విషయాలు తమ జీవితంలో అమలు చేసి మంచి ఫలితాలను పొందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ నాయక్, అనంతపురము ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అనంతపురము సబ్ ఇన్స్పెక్టర్లు జయనరసింహ, జాకీర్ హుస్సేన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా కృషి చేయండి

**- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**




అనంతకు మెమెంటోను అందిస్తున్న సత్యనారాయణరెడ్డి

అనంతపురం సిటీ, జులై 22 ప్రభాతవార్త

క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నార్పల సత్యనారాయణరెడ్డి మంగళవారం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి మెమెంటోలు అందించారు. సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలు నిరాధారణకు గురవుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయకుండా హామీలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వేదింపులకు గురి చేస్తున్నారన్నారు. పార్టీ అప్పగించిన పదవిని నిబద్ధతతో పని చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో స్థానిక సంస్థల నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు వైసిపి జెండా ఎగిరేలా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలతోపాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# డిపిఓపై దుర్భషలాడిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**- ఎంపీడీవోల, డిప్యూటీ ఎంపీడీవోల, పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ డిమాండ్**



జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ను ఆయన చాంబర్లో కలిసి వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ రాజ్ శాఖ అధికారులు



డిపిఓ నాగరాజునాయుడును కలిసిన పంచాయతీ కార్యదర్శులు

అనంతపురం రూరల్,జులై 22 ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడును దుర్భాష లాడి, పరుష పదజాలం తో దూషించిన తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆయనను మున్సిపల్ చైర్మన్ పదవి నుంచి తొలగించి, పార్టీ నుంచి సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకొని ఆయనను వెంటనే అరెస్టు చేయాలని జిల్లాలోని ఎంపీడీవోల అసోసియేషన్, డిప్యూటీ ఎంపీడీవోలు అసోసియేషన్ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ సభ్యులు, డిపిఓ ఆఫీస్ సిబ్బంది, గ్రేడ్ 5 సచివాలయ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీడీవోల అసోసియేషన్, డిప్యూటీ ఎంపీడీవోల అసోసియేషన్, పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ సభ్యులు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణశర్మను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి డిపిఓ నాగరాజునాయుడుపై దుర్భాషలాడిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేసీ ప్రభాకర్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి పై మాట్లా డిన మాట్ల పట్ల యావత్ ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది అందరూ తీవ్ర మనస్థాపానికి గురి కావడం జరిగిందని, కింద స్థాయి అధికారులతో కూడా ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తూ గ్రామస్థాయిలో కూడా ఏ సమస్య వచ్చిన త్వరతిగతిన సమస్యను పరిష్కరించే దిశగా అంకిత భావంతో పనిచేసే డిపిఓ నాగరాజు నాయుడు పట్ల అమర్యాదంగా మాట్లాడడం ఏమాత్రం సమంజసంగా కాదని,విధి నిర్వాహణలో ఆయనకు ఉన్న బిజీ షెడ్యూల్ మరియు డిపీ ఓ ఆఫీస్ లో తగినంత స్టాఫ్ లేకపోయినా దాదాపు మూడు నెలల నుండి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులు బదిలీల నుండి గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శుల బదిలీల విషయంలో బిజీగా ఉండి కొన్ని పనులు ఆలస్యం అవ్వడం జరిగింది, ఏదైనా పని ఉంటే సామరస్యంగా చెప్పి చేయించుకోవాలి కానీ ఇలా బహిరంగంగా దూషించడం పట్ల యావత్ జిల్లాలోని ఎంపీడీవోల అసోసియే షన్, డిప్యూటీ ఎంపీడీవోల అసోసియేషన్ పంచాయతీ కార్యదర్శుల అసోసియే షన్ సభ్యులమందరము తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. జిల్లా స్థాయి అధికారి నే ఈ విధమైన పద జాలంతో మాట్లాడితే, ఇక కింది స్థాయి ఉద్యోగులకు ఏ విధమైన మర్యాదలు ఉంటాయని, క్రిందిస్థాయి ఉద్యోగులు ఉద్యోగం చేయాలంటే భయపడడం జరుగుతుందని, రాజకీయ నాయకులు ఎవరైనా ఉద్యోగస్తులను ఈ విధంగా భయభ్రాంతులకు గురి చేయకుండా తగు చర్యలు తీసుకొని డిపిఓ నాగరాజు నాయుడుకు జరిగిన అన్యాయమును దృష్టిలో పెట్టుకుని రాబోయే రోజుల్లో ఏ రాజకీయ నాయకుడు ఉద్యోగస్తులపై పౌరుష పదజాలంతో దూషించకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శివన్నారాయణ శర్మను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోల అసోసియేషన్, డిప్యూటీ ఎంపీడీవోల అసోసియేషన్, పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్, డిపిఓ ఆఫీసు సిబ్బంది, గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అనంత యువతకు జాతీయ స్థాయిలో జల్ ఛాంపియన్స్ అవార్డులు

అనంతపురం న్యూటౌన్, జులై 22 ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో జల్ ఛాంపియన్స్ అవార్డులు అందుకున్న యువత

ఐక్య రాజ్య సమితి అనుబంధ సంస్థ వాటర్ ఎయిడ్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో యువతకు జల్ ఛాంపియన్స్‌పై అవగాహన కల్పించి యువతను వాటర్ ఎయిడ్ ఇండియా వాష్ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 25 వేల మంది యువతను భాగం చేసినందుకు దేశ వ్యాప్తంగా 5 మందికి ఇచ్చే వాటర్ ఎయిడ్ ఇండియా జల్ ఛాంపియన్స్ అవార్డులను 3 అవార్డులు అనంతపురం జిల్లాకు చెందిన యువతకు రావడం జరిగింది. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా కు చెందిన బిసాతి భరత్, బిసాటి జీవన్ కుమార్, కురుబ జయ మారుతి డిల్లీలోని ఎన్.ఎస్.ఐసీ ఒక్లాలో సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.కే.మాధవన్ చేతుల మీదుగా జల్ ఛాంపియన్స్ అవార్డులను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిసాతి భరత్ మాట్లాడుతూ..జల సంరక్షణకు చేసిన కృషికి ఈ అవార్డు రావడం జరిగింది అని పేర్కొన్నారు. వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో యువతకు జల సంరక్షణ, క్యాచ్ ది రైన్, వాటర్ వాష్ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ, హైజీన్, శానిటేషన్ వంటి కార్యక్రమాలపై అవగాహన అలాగే జల్ శపత్ వంటి కార్యక్రమాలపైనే కాకుండా జిల్లాలో అనేక మంది యువతకు వాటర్ ఎయిడ్ ఇండియా పై అవగాహన కల్పించి యువతను భాగ స్వామ్యం చేసినందుకు దేశ వ్యాప్తంగా 5 మందికి జల్ ఛాంపియన్స్ అవార్డు లో ఇస్తే అందులో 3 అవార్డులు మన అనంతపురం జిల్లాకు రావడం సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకోవడం ద్వారా ముందు ముందు ఇంకా ఎక్కువ బాధ్యత తో సమాజానికి తమ వంతుగా సేవలు అందిస్తాం అని పేర్కొన్నారు.

# అక్రమ నిర్భందాలకు భయపడం : పసలూరి ఓబిలేసు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

అనంతపురం, జూలై 22 ప్రభాతవార్తబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలు నొక్కడానికి వైసిపి నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులు, గృహనిర్భంధాలకు పాల్పడుతోందని వైసిపి ఎస్సీ సెల్ అనంతపురం అర్బన్ నియోజక వర్గం అధ్యక్షులు పసలూరి ఓబిలేసు వాపోయారు. పసలూరి ఓబిలేసు ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు త్రీ టౌన్ పోలీసులు గృహనిర్భంధం చేశారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక వైసిపి నాయకులతో కలిసి ఓబిలేసు స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మరల్చడాని డైవర్షన్ రాజకీయలు చేస్తోందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారన్నారు. అదే విధంగా దళిత మహిళలకు రక్షణ కరువైందన్నారు.

ఏడుగుర్రాలపల్లి దళిత మైనర్ బాలిక పాశవికంగా అత్యాచారానికి గురై గర్భం దాల్చి, ప్రసవించిన నేపథ్యంలో తల్లి బిడ్డల ఆరోగ్య వివరాలు బులెటిన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏడుగుర్రాలపల్లిలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. హోమ్ మంత్రి పర్యటనకు వచ్చి కనీసం బాధిత మైనర్ బాలికను పరామర్శించకపోలడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా అక్రమ అరెస్టులు, గృహనిర్భంధాలు మానుకుని హామీలు అమలు చేయాలన్నారు. అక్రమ అరెస్టు, కేసులకు భయపడమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మినరసమ్మ, లీలమ్మ, సీనియర్ నాయకులు రహీమ్, సురేంద్ర, రాజేస్, జగపతిబాబు, నాగభూషణ పాల్గొన్నారు.

**CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, Shaik Khader Basha S/O Shaik Ismail R/O 5/45a Poter's Line, Guntakal, Anantapur, Andhra Pradesh - 515801, have changed my minor son's name aged about 17 years from Shaik Mohammad Ruman to Shaik Mohammad Hussain.

(Ro.No. 15481)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పోతలయ్యకు బోనాలు సమర్పించిన మహిళలు

అనంతపురం రూరల్, జులై 22 ప్రభాతవార్త



స్వామికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

అనంత రూరల్ మండలం సోమల దొడ్డి పంచాయతీ పాము రాయి గ్రామంలో గల పోతలయ్య స్వామికి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బోనాల పండు గ ఘనంగా నిర్వహించ డంతో ఈ పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు బోనాల నెత్తిన పెట్టుకొని గ్రామ వీధుల్లో తిరిగి అనంతరం పోతలయ్య దేవాలయంలో బోనాలను సమర్పించి స్వామివారి మొక్కులు తీర్చుకుని స్వామివారి ఆశీస్సులు అందుకుని తీర్థ ప్రసాదాలు అందుకుని బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసం చివరి వారంలో గ్రామంలో పోతలయ్య బోనాల ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆషాడ మాసం చివరి వారంలో పోతలయ్య స్వామికి గ్రామంలోని ప్రజలంతా బోనాల ఉత్సవ నిర్వచించి, గ్రామంలోని మహిళలు యువతలు, బోనాల నిచ్చిన పెట్టుకుని గ్రామము వీధుల్లో ఊరేగించి అనంతరం పోతలయ్య స్వామికి ఆ బోనాలు సమర్పించి స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం జరిగిందన్నారు.

# పాముురాయిలో సూపరి పాలన తొలి అడుగు




పాముురాయిలో తొలి అడుగు కరపత్రాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,జులై 22 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం సోమల దొడ్డిగ్రామపంచాయతీ పాముురాయిలో టిడిపి నాయకులు సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి పాముురాయి లోని ఇంటింటికి వెళ్లి తొలి అడుగు కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు సోమలదొడ్డి గ్రామపంచాయతీ పాముురాయిలో సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి పాముురాయి లోని ప్రతి ఇంటికి వెళ్లి తొలి అడుగు కరపత్రాలను అందజేసి ప్రభుత్వం చేసిన మంచిని, అందితున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు.

# సిఐ యుగంధర్ అందిస్తున్న సేవలు అమోఘం

పామిడి, జులై 22 ప్రభాతవార్త



సిఐ యుగంధర్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

శాంతిభద్రల పరిరక్షణలో నిక్కచ్చిగా వ్యహరిస్తున్న సిఐ యుగంధర్ ప్రజలకు అందిస్తున్న సేవలు మరువలేనివని పి.కొత్త పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్ చౌదరీ, క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, కన్వీనర్ బొమ్మా మోహన్, ప్రధాన కార్యదర్శి రాము, యువజన విభాగం నేత వెంకటేష్‌చౌదరీ కొనియాడారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నందు మంగళవారం సాయంత్రం సిఐ యుగంధర్ జన్మదినోత్సవ వేడుకలను టిడిపి నాయకులు, పోలీసు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సిఐ యుగంధర్ తక్షణం స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

గ్రామాల్లో ప్రజలకు చట్టాలపై అవగాహణ కల్పిస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. సిఐ యుగంధర్ ప్రజల మన్ననలను పొందుతూ భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసిన సిఐ యుగంధర్ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ శాంతిభద్రల పరిరక్షణకు కృషి చేస్తున్నానని ఈక్రమంలో నా జన్మదినోత్సవ వేడుకలను ఇంతటి ఘనంగా చేపట్టడం నాకు సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ మాజీ కన్వీనర్ గౌస్‌ఫీర, టిడిపి మాజీ కన్వీనర్ శివశంకర్, నాయకులు హమాలి గోపాల్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 22-07-2025 PM 10:53 Page 1



# అన్నదాతల సుభిక్షమే ప్రభుత్వ లక్ష్యం..!!

### -జలహారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గంగపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

**గుంతకల్లు, జూలై 22 ప్రభాతవార్త**

అన్నదాతల సుభిక్షమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావడంతో శ్రీశైలం ప్రాజెక్టు నుండి కాలువకు మంగళవారం నీళ్ల విడుదల చేశారు. దీంతో ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసి కసాపురం హంద్రీనీవా కాలువ వద్ద గంగపూజ చేసి, జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సుభిక్షం కోసం కేవలం 40 రోజుల్లోనే కాలువ విస్తరణ పనులు పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వర్షాలు కూడా సకాలంలో కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పరివాహక ప్రాంతాల చివరి వరకు నీటిని తీసుకెళ్తామన్నారు. ప్రస్తుతం మల్యాల నుండి జీడిపల్లి వరకు 380 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందన్నారు. మరికొన్ని రోజుల్లోనే 3450 క్యూసెక్కుల నీటిని అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే నియోజకవర్గంలోని 12 చెరువులకు నీళ్ల నింపే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, హంద్రీనీవా ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దార్ రమాదేవి, పార్టీ నాయకులు రామన్నచౌదరి, పత్తి హిమబిందు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**దర్గాలో ప్రార్థనలు :** పాత గుంతకల్లులోని ప్రసిద్ధ సయ్యద్‌మస్తాన్‌వలి పెద్ద దర్గా ఉరుసు మహోత్సవంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి చాదర్, పూలు, చక్కెర సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు.

**దేశంలో ఎక్కడా లేని విధంగా సూపర్ సిక్స్ పథకాలు**

దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కొనియాడారు. మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే పట్టణంలోని 29,30 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నట్లు తెలిపారు. సంక్షేమంలో భాగంగా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని, అందుకు ఏడాదికి 35 వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

# రానున్న నాలుగేళ్లలో రాప్తాడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది

### - పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యం
### - హంపాపురంలో సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత



అభివృద్ధి పనులను చూపుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు, జులై 22 ప్రభాతవార్త**

రానున్న నాలుగేళ్లలో రాప్తాడు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు, పూలహారాలను తీసుకురావద్దని ఇప్పటికే ఎమ్మెల్యే కార్యాలయం విజ్ఞప్తి చేయగా గ్రామస్థులు వాటి స్థానంలో పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్, పెన్నులు తీసుకొచ్చారు. వాటిని ఎమ్మెల్యే సునీతకు అందజేయగా స్థానిక పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో వ్యవసాయశాఖ ద్వారా అన్నదాత రైతు సేవా సంఘం వారికి 8లక్షల సబ్సిడీతో డ్రోన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా పొలాలకు మందుల పిచికారి చేసే విధానాన్ని ఎమ్మెల్యే సమక్షంలో రైతులకు వివరించారు. అనంతరం 50లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్, మండల, పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆమె గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏడాది కాలంలో ఒక్కో ఇంట్లో ఎంత లబ్ధి జరిగిందన్నది వివరించారు. ఈ ఒక్క గ్రామంలో గతంలో 1 కోటి నిధులతో బీసీ హాస్టల్ భవనం, 1.50కోట్లతో సీసీ రోడ్లు, ఈ సంవత్సరం 9 లక్షల 20 వేలతో గోకులం షెడ్లు, 28 మందికి 26 లక్షలు 36 వేలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 11 కోట్లు 45 లక్షలు రుణాలు ఇచ్చామన్నారు. రాప్తాడు మండలంలో 12కోట్లతో రోడ్ల నిర్మాణాలు, 6,163 మందికి సంవత్సరానికి 35 కోట్ల 47లక్షలు పింఛన్ల రూపంలో అందజేసినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద 33 మందికి 24లక్షలు, 6,696 గృహాలకు కొళాయి కనెక్షన్లకు 1 కోట్ల 22 లక్షలు కేటాయించినట్టు చెప్పారు. తల్లికి వందనం 5,017 మందికి 6 కోట్ల 52 లక్షలు అందిందన్నారు. 12,539 రేషన్ కార్డులు, 4 కోట్ల 52 లక్షలు ఉపాధి హామీ నిధులు ఇచ్చారన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 27 కోట్ల 35 లక్షలు ఇచ్చారన్నారు. 6 కోట్లతో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలు చేపట్టినట్టు చెప్పారు. ఏడాది కాలంలోనే ఇన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని రానున్న నాలుగేళ్లలో ఇంకా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చూస్తారన్నారు. ముఖ్యంగా రాప్తాడులో ఇప్పటికే జాకీ పరిశ్రమను వైసీపీ నాయకులు కమీషన్ల కోసం వెళ్లగొట్టారన్నారు. అందుకే ఆ పరిశ్రమ స్థానంలో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. ఇలాంటి పరిశ్రమలు మరిన్ని తీసుకొస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలో నుంచి చిగిచెర్ల, ధర్మవరం లింక్ వరకు ఉన్న మట్టి రోడ్డు స్థానంలో తారు రోడ్డు వేయించమని విజ్ఞప్తి చేయగా త్వరలోనే తారు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు.



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాంప్లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే

# జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాల పెండింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

### -వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

**అనంతపురం కలెక్టరేట్, జూలై 22 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాల పెండింగ్ పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పంచాయతీ సెక్టార్, జిఎస్‌డబ్ల్యుఎస్, తదితర అంశాలపై డిపిఓ, డిఎల్‌డిఓలు, డిఎల్‌పిఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇఓఆర్‌డిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాలను ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతగా చేపట్టాలని ఆదేశించారు. సిటిజన్ ఈకెవైసి, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ వేగంగా చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ 100 శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఐఏఆర్ఎస్ కాల్స్ ద్వారా సేవల గురించి ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతోందని, ఇందులో భాగంగా ఇంటింటి చెత్త సేకరణలో పలు మండలాల్లో 50 శాతం కన్నా ఎక్కువ నెగిటివ్ రావడం జరిగిందన్నారు. ఎక్కువ నెగిటివ్ ఫీడ్‌బ్యాక్ వున్న మండలాల్లో సీరియస్‌గా తీసుకుని ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయకపోతే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సిటిజన్ ఫీడ్‌బ్యాక్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని, సచివాలయాల్లో ఇందుకు సంబంధించిన క్యూఆర్ కోడ్ పెట్టాలని, ఈ విషయమై ప్రతిరోజు పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిపిఓ నాగరాజునాయుడు, సిపిఓ ఆశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారు చేయాలి



విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, జూలై 22, ప్రభాతవార్త**

కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారుచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బడే నాయక్ తండాలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా అక్కడున్న ప్రాథమికపాఠశాలను ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా బడే నాయక్ తండాలో చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లెసింధూర రెడ్డి ఆంగ్లం పాఠ్యాంశాన్ని బోధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన అందించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. మధ్యాహ్న భోజనంలో మంచి పౌష్టికాహారం అందిస్తున్నారా అని ఎమ్మెల్యే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యను విద్యార్థులకు సన్న బియ్యంతో కూడిన ఆహారాన్ని అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు పొంది తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్



ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న అధికారులు

**లేపాక్షి, జులై 22 ప్రభాతవార్త**



ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం వద్ద స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్

ప్రపంచ పర్యాటక క్షేత్రంగా పేరొందిన లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయాన్ని టూరిజం, హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్‌తో పాటు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు మంగళవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు లక్ష్మనారాయణశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైలవర్ణ చిత్రాలను పరిశీలించి ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. వేలాడే స్తంభాన్ని చూచి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీదుర్గాదేవి, వీరభద్రస్వాములకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో వారిని ఘనంగా సత్కరించారు. లేపాక్షి నంది విగ్రహాన్ని చూచి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వారి వెంట పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్, లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, తదితరులు వున్నారు.

# శతజయంతి ఉత్సవాలపై పలు ప్రాంతాలు సందర్శించిన అజయ్ జైన్

**పుట్టపర్తి (కల్చరల్), జులై 22, ప్రభాతవార్త**



బాబా శతజయంతి ఉత్సవాలు ఏర్పాట్లపై చర్చిస్తున్న రాష్ట్ర టూరిజం కల్చరల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ వి.రత్న, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ , టూరిజం, కల్చర్ అజయ్ జైన్ తోపాటు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లాఎస్పీ రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు శ్రీ సత్య సాయి మందిరంలో పలు ప్రాంతాలను సందర్శించారు. తొలుత హెలిప్యాడ్ సందర్శించి పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. వెస్ట్ గేటు నుండి ఔటర్ రింగ్ రైడ్ వరకు పరిశీలించారు.వెస్ట్ గేటు సర్కిల్ నందు శ్రీ సత్య సాయి విగ్రహం ఏర్పాటుకు పలు సూచనలు చేశారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం దగ్గరఉన్న జాతీయ రహదారి 44 రోడ్డు సందర్శించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అన్నారు. శిల్పారామం సందర్శించి సుందరీకరణ చేయాలని అన్నారు. చిత్రావతి రోడ్డు సందర్శించి రోడ్డు పనులు మరమ్మతులు చేయించి, మొక్కలు నాటాలని, బోటింగ్ ప్రాంతాన్ని సందర్శించి బోటింగ్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని పలు సూచనలు జారీ చేశారు. శ్రీ సత్య సాయి 100వ జయంతిని పురస్కరించుకొని నవంబర్ మాసం 22,23 తేదీలలో జరిగే కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లను చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కి సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, జూలై 22, ప్రభాతవార్త**



ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గూర్చి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు

సీఎం చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర సుపరిపాలన సాధ్యమవుతుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ 15,16 వార్డులలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ , చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అంతకమునకు ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత పాలకులకులు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నామని తెలిపారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం తప్పనిసరి కావడంతో మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్ సమావేశాలకు హాజరు కాకపోవడాన్ని ఎమ్మెల్యే తప్పుపట్టారు. త్వరలోనే సిసీ రోడ్లు, డ్రైనేజీలు , తాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, జూలై 22, ప్రభాతవార్త**

అనారోగ్యం బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆసుపత్రిలో వేలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాంటి కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకులాగా అండగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ.3,60,070 ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలంకు చెందిన చిన్న కృష్ణమ్మ కు రూ.40 ,437, కృష్ణాపురానికి చెందిన అలివేలమ్మకు రూ.62,366లు ,పుట్టపర్తి మండలం పైపల్లికి చెందిన రామచంద్రకు రూ,1,34,648 , కొత్తచెరువు మండలం నారాయణపురం చెందిన కుంటిమద్ది లోకేష్‌కు రూ.1,02619 లు, పుట్టపర్తి చెందిన మహమ్మద్‌కు రూ.20,000 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపి చార్జీలను వెంటనే తగ్గించాలి..!

### - మండల సమావేశంలో సమస్యలపై వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు, సర్పంచుల నిరసన
### - ఎంపీటీసీల కోరం కోసం వేచి చూడటంతో ఆలస్యంగా ప్రారంభమైన సమావేశం
### - అధికారులు ప్రగతి నివేదికలు ఎందుకివ్వడంలేదని ప్రశ్నించిన ఎంపీటీసీ సభ్యులు
### - అధికమవుతున్న కుక్కలు, కోతుల సమస్యకు పరిష్కారమెపుడని నిలదీత



ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు, సర్పంచులు

**ఉరవకొండ, జూలై 22 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును నిలిపివేసి ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు, సర్పంచులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎం.నరసింహులు అధ్యక్షతన ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగగా వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం కాగానే వైఎస్సార్‌సీపీ సర్పంచులు మీనుగ లలిత, బి.యోగేంద్రరెడ్డి, డి.శివమ్మ, మేకల సిద్దప్ప, ఎంపీటీసీలు జి.వన్నూరుసాబ్, ఈశ్వర్‌బాబు, దబ్బర వెంకటేష్, సుంకమ్మ, శోభ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపా రు. రైతులపై భారం పడకుండా వ్యవసాయ బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్ధాంతరంగా ఆగిన నాడు-నేడు పనులను వెంటనే కొనసాగించాలని, మార్కెట్ల పతనంతో కుదేలైన రైతులకు వెంటనే అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,122 కోట్లు వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. సమావేశంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత మాట్లాడు తూ దాదాపు ఏడాదికాలంగా బాలాజీ థియేటర్ ముందు ఎస్సీ కాలనీలోగల నీటిట్యాంకును శుభ్రం చేయడంలే దని, ట్యాంకు పైకప్పు శిథిలమై వాటి పెచ్చులూడి నీటిలో పడుతున్నాయని కలుషితమైన నీటినే సరఫరా చేస్తున్నారని వాపోయారు. పట్టణానికి శుద్ధిచేసి క్లోరినేషన్ చేసిన నీటిని ఎప్పుడు సరఫరా చేస్తారన్నారు. ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్ మాట్లాడుతూ పట్టణంలోని నీటి వృథాను అరికట్టాలని, జీఎల్ఎస్ఆర్‌లు, ఓహెచ్ఎస్ఆర్‌లను నిబంధనల మేరకు శుభ్రం చేయడంలేదన్నారు. వివిధ శాఖల ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని రెండుమూడు సమావేశాలనుండి అడుగుతు న్నా ఇవ్వడంలేదన్నారు. పట్టణంలో కుక్కలు, కోతల సమస్యకు పరిష్కారం ఎప్పుడని ప్రశ్నించారు. ఉరవకొం డలో కుళాయిల కనెక్షన్లు ఇవ్వడంకోసం రోడ్లను తవ్వి మరమ్మతులు చేయకుండా వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. దీంతో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ బదిలీల కారణంగా కొత్త అధికారులు వచ్చారని తరువాతి సమావేశానికి తప్పక ప్రగతి నివేదికలను అందిస్తామన్నారు. పక్షం రోజులకు ఒకసారి తాగునీటి ట్యాంకులను తప్పక శుభ్రంచేసి క్లోరినేషన్ చేయాలని, ఎప్పుడు శుభ్రం చేసింది తేదీలను ట్యాంకులపై స్పష్టంగా రాయాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని ఇందుకోసం ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో జేజేఎం నిధులు రూ.16 కోట్లతో ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి పైప్‌లైన్‌ను కేవలం 6 నెలల్లో ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి 40 లక్షల లీటర్ల నీటిని అదనంగా తెచ్చుకొంటున్నామన్నారు. ప్రస్తుతం రెండు మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోందని రాబోవు రోజుల్లో ప్రతిరోజూ నీటి సరఫరాకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లో రూ.60 లక్షల రూపాయలతో రెండు మైక్రో ఫిల్టర్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఇకపై పట్టణంతోపాటు స్కీమ్‌లోని మరో 7 గ్రామాలకు శుద్ధమైన తాగునీటి అందిస్తామన్నారు. నెరమెట్ల సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను అర్ధాంతరంగా నిలిపివేయడంతో అనేక పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెండింగ్ పనులను ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. దీంతో ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప మాట్లాడుతూ నాడు-నేడు పనులపై ప్రభుత్వం నివేదికలు అడిగిందని త్వరలోనే పనులు ప్రారంభం కావచ్చున్నారు. మండలంలో నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్‌కాగా గత ప్రభుత్వం విలీనం చేసిన పాఠశాలలను అంతకు ముందు తరహాలోనే పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రగతిని వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్, సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి, మండల ఇంజనీర్ రవీంద్ర, ఏవో బి.రామకృష్ణుడు, హౌసింగ్ ఏఈ అశ్వర్థనారాయణ, విద్యుత్ ఏఈ గురుమూర్తి, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్, ఉపాధిహామీ ఏపీవో సుజాత, వెలుగు ఏపీఎం శివయ్య తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయడంలేదని ప్రశ్నిస్తున్న మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత





సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎం.నరసింహులు